
# "[illegible]!"

'విపంచి'



"ఈ ప్రపంచంలోకెల్లా అర్థంకాని పదార్థం అని ఒకటేదన్నా వుంటే – ఖచ్చితంగా అది ఆడదే' ముఖ్యంగా మనదేశంలో ఆడది''

నూతిలో కప్పలు –' డిగ్రీలు చదివినా, పోస్టుగ్రాడ్యుయేషన్లు చేసినా ఆడది ఆడదే'వాళ్ళని మించిన పిరికిగొడ్లు వేరేవి వుండవుగాక వుండవు'

ఎందుకంతగా భయపడుతుంది ఆడపిల్ల?వాళ్ళకి మెదడు, ఆ మెదడులో ఆలోచనలు, అభిప్రాయాలు, వ్యక్తిత్వాలు, అవగాహనలుండవా?? లేకపోతే ఇలా జరుగుతుందా?"

ఇరవైమూడేళ్ళ వయసున్న పురుషోత్తమ్ కంఠంలో ఆవేశం ప్రతిధ్వనించింది.

ముక్కుపుటాలు బిగించి కళ్ళు పెద్దవిచేసి, ఎంతో తీవ్రమైన గొంతుతో అన్నాడతను

సాహిత్యం గురించి ఏదైనా తీవ్రంగా చర్చించేటప్పుడు మాత్రమే అతని మొహం ఆ మార్పులని చూపుతుంది

కాని ఇవాళెందుకో చాలా విచిత్రంగా, అకస్మాత్తుగా అమ్మాయిలు మా సంభాషణలోకి వచ్చేసి, ముఖ్యులుగా మారిపోయారు

"ఏం జరిగింది పురుషోత్తమ్? ఆడపిల్లలపై నీకెందుకంతకోపం? ఆడవాళ్ళు పిరికివాళ్ళు బహుశా అయితే అయివుండొచ్చుగాని వాళ్ళు చాలా తెలివైనవాళ్ళు నా దృష్టిలో అన్నీ తెలిసినా ఏమీ తెలియనట్లు నటించడంలో దిట్టలు, వాళ్ళ వ్యక్తిత్వాలకి, అభిప్రాయాలకి పరిధులు గీసుకొన్నారు ఆఫ్‌కోర్స్, అనేకమార్లు ఆ పరిమితులతో మూర్ఖత్వంగా వ్యవహరిస్తారు.

ఇప్పుడదంతా ఎందుకుగాని – అసలేం జరిగిందో చెప్పు!" సిగరెట్ వెలిగించుకొంటూ చెప్పాను పురుషోత్తమ్‌తో నేను

ఒక్కక్షణం యిబ్బందిగా కదిలాడు పురుషోత్తమ్ 'మీకు తెలుసుగా? నాకు అమ్మాయిలంటే సహజంగానే ఆరాధన వుందని, వాళ్ళనెంతో గౌరవిస్తానని."

నవ్వొచ్చింది నాకు – చాలా సహజం' స్త్రీ అంటే పురుషుడికి, పురుషుడంటే స్త్రీకి పరస్పర గౌరవం (బహుశా అదొక రకమైన ప్రేమాకర్షణ అనాలి) వుండటం అత్యంత సహజం!

అటువంటిది ఈ అమ్మాయిలు ఎందుకిలా ప్రవర్తిస్తారో అర్థంకాదు వాళ్ళు వాళ్ళు ఎంత దారుణంగా, పిరికితనంగా, మూర్ఖంగా ప్రవరిస్తారు–?" పురుషోత్తమ్ గొంతు ఎంతో ఆవేదనతో వణికింది

* * *

పురుషోత్తమ్ ఇంట్లో కూర్చుని, ఏదో కథతో కుస్తీపడుతున్న ఉదయం ఎనిమిది గంటలవేళ –

ఇంట్లో అతనొక్కడే –

చటుక్కున అతని ఏకాంత నిశ్శబ్దాన్ని భగ్నంచేస్తూ, మంద్రంగా మృదుపాదాల సవ్వడి – ఆ వెనకనే గాజుల చప్పుడు –

"పెద్దమ్మగారూ!" ఓ ఆడపిల్ల గొంతు కుండాల్సిన తియ్యదనం ఆ స్వరంలో

ఆ గొంతుని గుర్తుపట్టాడు పురుషోత్తమ్

ఎదురింట్లో వుండే శోభనాద్రిగారి అమ్మాయి సావిత్రి గొంతు అది' అంతకుముందు చాలాసార్లు తన తల్లితో మాట్లాడటం గమనించే వున్నాడతను

సావిత్రి గది గుమ్మందాటి లోపలికి రాబోయి చప్పున ఆగిపోయింది- ఎదురుగా వున్న పురుషోత్తమ్‌ని చూసి

ఆమె కళ్ళని బెరుకు ఆక్రమించుకొంది. సన్నటి చెమట నుదుటి మీద ప్రత్యక్షమైంది.

చదవడానికి తీసుకెళ్ళిన వారపత్రిక చటుక్కున నేలమీదకి గిరవాటేసి వెనుదిరిగి పారిపోయింది సావిత్రి

క్రిందపడున్న పుస్తకాన్ని, వెళ్ళిపోతున్న సావిత్రిని మార్చి మార్చి చూసాడు పురుషోత్తమ్ అతను నిజంగా నిర్ఘాంతపోయాడు.

సావిత్రికి పదిహేడేళ్ళ వయసు కాలేజిలో డిగ్రి మొదటి సంవత్సరం చదువుతోంది అయినప్పటికి ?!

★ ★ ★

ముందుగా ఆ అమ్మాయి వెళ్ళిపోతుంది – తలని రెండు భుజాల మధ్యకి కుదించుకుని

ఎక్కడో వుద్యోగం చేస్తున్నట్లుగా తెలియజేస్తుంది ఆమె అలంకరణ, ఆకారం

గుండ్రని కళ్ళద్దాలజోడు, ఒకచేతిలో టిఫిన్ బాక్స్ –

రోడ్డుమీద తనదారిన తాను నడుచుకుంటూ పోతున్న పురుషోత్తమ్ అప్పుడు చూసాడు ఆ దృశ్యాన్ని.

వేగంగా నడవటంలో ఎలా జరిగిందో పొరబాటు తెలియదుగాని ఆ వుద్యోగిని పర్స్‌జారి రోడ్డుమీద పడిపోయింది. ఆవిడది గమనించకుండా సీరియస్‌గా తలదించుకుని వెళ్ళిపోతోంది

చప్పున పర్స్ అందుకొని ఆవిడ్ని పిల్చాడు పురుషోత్తమ్ "ఏవండీ మాట – జస్టేమినిట్ అంటూ వేగంగా ఆవిడవైపు అడుగులేసాడు

ఆవిడ రారత్తిపోయింది మరింత స్పీడ్ పెంచేసింది నడక ఆవిడ్ని అందుకోలేక నానా యాతన పడ్డాడు పురుషోత్తమ్

చివరి కెలాగైతేనే ఆవిడ్ని చేరి, పర్స్ భద్రంగా అందించాడు

పురుషోత్తమ్ చేసిన సహాయానికి ఆవిడ కనీసం కృతజ్ఞతలు కూడా చెప్పలేదు సరికదా, చిర్నవ్వు అయినా నవ్వలేదు

మౌనంగా తనదారిన తాను వెళ్ళిపోయింది

★ ★ ★

సిన్మాహాలు నిండిపోయి వుంది

సిన్మా ప్రారంభం కావటంతో చీకటిగా వుంది హాలంతా

## "మైడియర్ ఇడియెట్!"

ఓ మూలన కూర్చుని సిన్మా చూస్తున్న పురుషోత్తమ్ ఆ చీకట్లో గేట్‌కీపర్ ఓ స్త్రీని అటువైపు తీసుకురావటం చూసాడు

అదిగోండమ్మా – ఆ మూలన ఆయన ప్రక్కన ఓ సీటుంది అక్కడకెళ్ళి కూర్చోండి పురుషోత్తమ్ ప్రక్కనున్న సీటువైపు బ్యాటరిలైటువేసి చూపిస్తూ, ఆ నలభైఏళ్ళ స్త్రీతో చెప్పాడు గేట్‌కీపర్

పురుషోత్తమ్ తలతిప్పి, వాళ్ళని చూసాడు.

'మగాళ్ళ పక్కనా – బాబోయ్! నా ప్రాణంపోయినా కూర్చోను మగాళ్ళ పక్కన నాకు సీటు చూపిస్తావటయ్యా' ఆ నలభైఏళ్ళ స్త్రీ కంఠంలో కోపం, భయం

ఇంకెక్కడా ఖాళీలేదు కదమ్మా!'

అయినా సరే!

చుట్టుప్రక్కలవాళ్ళు తాము డిస్టర్బ్ అయ్యేలా ఆవిడ చేసినందుకు, ఆవిడ్ని విసుక్కుంటున్నారు

ఆవిడదేం పట్టించుకోలేదు నాలుగు నిమిషాలబాటు సర్ది చెప్పాడు గేట్‌కీపర్

అయినా లాభంలేకపోయింది

ఆవిడ పురుషోత్తమ్ ప్రక్కన కూర్చోవటానికి ససేమిరా వీలుకాదన్నది చివరికి నిలబడే సిన్మా చూసిందావిడ.

★ ★ ★

ఈ మూడు సంఘటనలు వరుసగా, ఎంతో సహజంగా కళ్ళకు కట్టినట్లుగా చెప్పుకొచ్చాడు పురుషోత్తమ్ – ఎంతయినా రచయిత కదా!

మీరే చెప్పండి గురువుగారూ! ఆవిడ ఎందుకలా భయపడుతుంది. నా చిన్ననాటినుండి నాకు తారసపడిన ప్రతి ఆడది అలాగే ప్రవర్తించింది

నాలో రాక్షసుడున్నాడా? నాకు స్త్రీ అంటే చిన్నచూపుందా? మరెందుకు ప్రతిస్త్రీ. అతను ఆవేశాన్ని నిగ్రహించుకోవటానికి ఓ క్షణం ఆగాడు

"సావిత్రినే తీసుకోండి – ఆ అమ్మాయి మా అమ్మని పెద్దమ్మ అని పిలుస్తుంది అయినా నన్ను నమ్మలేక భయపడి, కనీసం పుస్తకం చేతికివ్వటానికి కూడా జడిసి, నేలమీదకి గిరవాటేసి వెళ్ళిపోయింది

ఎంత నిర్లక్ష్యం – మరెంత పిరికితనం?

మగవాడితో సమానంగా వుద్యోగాలు చేస్తున్నా మగవాడు చేసిన సాయానికి కృతజ్ఞతలు చెప్పటాన్ని ఏదో చెయ్యరాని పనిగా భావించుకున్న వుద్యోగిని

వయసులో పెద్దదైనా ఆమెకి నా ఈడు బిడ్డలున్నా, నా ప్రక్కన కూర్చొని, సిన్మా చూడటానికి జడిసిన ఆ నలభైఏళ్ళ ఆవిడ

ఏమిటి వీళ్ళంతా?

మా కాలేజి రోజుల్లో నా క్లాస్‌మేట్ అమ్మాయిలు మూతలు బిగించుకొని, మూగనోము పట్టేవాళ్ళు క్లాసులో సర్దాగా పాలిటిక్స్ లెక్చరర్‌గారు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటుచేస్తే, నోరు విప్పేవాళ్ళు కాదు

మౌనంగా సందడి చెయ్యని సీతాకోక చిలకల గుంపులా వెళ్ళిపోయేవాళ్ళు అమ్మాయిలు'కార్తీకమాసం తోటకి అంతా సర్దాగా వెళ్తే అందమైన ప్లాస్టిక్ బొమ్మల్లా కూర్చునేవాళ్ళు పొరబాటున కూడా పలకరించేవారు కాదు

తనకేం కావాలో, జీవితంనుంచి తనేం పొందాలనుకుంటుందో ఏమాత్రం ధైర్యంగా చెప్పలేని ఈ అమ్మాయిలంతా రేపు పెళ్ళిళ్ళు అయిన తర్వాత మొగుళ్ళ చెప్పుల క్రింది తేళ్ళేగా?!

స్టేజీలెక్కి 'స్త్రీ పురుషుల సమానత్వం' అని స్పీచ్‌లమీద స్పీచ్‌లిచ్చి, బయటకొచ్చేటప్పటికి ఓ మగవాడి ప్రక్కన కూర్చోవటానికి భయపడుతున్నారు

ఆధునిక యుగంలో అబలకాదు సబల' అనేసి పంటరిగా రావటానికి భయపడిపోతారు అంట్లు తోమటమేకాదు అంతరిక్షంలోకి వెళ్ళటం కూడా చేతొచ్చు' అని పెద్ద కబుర్లు చెబుతారు చివరికి ఓ మగవాడితో మామూలుగా మాట్లాడే ధైర్యంలేదు సంఘంలో నలుగురితో కలిసిపోవట మనేదే లేదు


అందుకే అంటున్నా – ఈ ఆడవాళ్ళంతా పిరికిగొడ్డు! అంట్లు తోమటానికి, వంట వండటానికి మాత్రమే తాము పనికొస్తామనుకుంటున్నారు! నూతిలో కప్పలు – వ్యక్తిత్వ వికాసం పొందలేని కప్పలు" ఖచ్చితంగా కప్పలే!!!" పురుషోత్తమ్ మొహం ఎర్రబారిపోయింది – విపరీతమైన కోపం ముంచుకురాగా

అతని పరిస్థితిని, అతనికంత ఆవేదనని, ఆవేశాన్ని కలిగించిన సంఘటనలని నేను అర్థం చేసుకోగలను

ఆడవాళ్ళల్లో ఎక్కువశాతం పురుషోత్తమ్ చెప్పిన దానికంటె ఏ మాత్రం భిన్నంగా ప్రవర్తించరు

ఇదంతా నాకు తెలుసు – అయినా నేనెప్పుడూ ఆలోచించలేదు ఆలోచించిన కొద్దిసార్లు నాకు జవాబు దొరకకపోవటంతో నేను దాని గురించి ఆలోచించలేదు

"పురుషోత్తమ్! నీ అభిప్రాయం నిజమే – కాని పూర్తి నిజంకాదు! మన వూరులాంటి ఓ మాధిరి పట్టణాల్లో వుండే ఆడపిల్లలకి, విజయవాడ, విశాఖ, [illegible] నగరాల్లో జీవించే ఆడపిల్లలకి [illegible] వుంది. సిటీగాల్స్



ఎంతో సోషల్‌గా మూవ్ అవుతారు – అందరూ కాకపోయినా, ఎక్కువ మంది' ఆఫ్‌కోర్స్, ఇక్కడ కూడా వుంటారు కాకపోతే మనకి తారసపడలేదు'

ఆ సంభాషణకి స్వస్తి వాక్యం చెప్పేద్దామన్న వుద్దేశ్యంతో అన్నాను నేను.

తల అడ్డంగా ఆడించాడు పురుషోత్తమ్ 'మీరు పూర్తిగా పొరబడుతున్నారు' ఆడపిల్లల మనస్తత్వాలకి మినహాయింపులుండవు ప్రపంచంలో ఎక్కడవున్నా, ఆడది ఒక్కలాగే ప్రవర్తిస్తుంది. మహా అయితే మీరు చెప్పిన నగరాల్లో ఒక్కశాతం కొద్దిగా మాట్లాడుతారేమో?

అసలు ఆడది మగవాడ్ని మామూలుగా పలకరించటానికి ఎందుకు భయపడుతుంది?

తను కలిగించుకొన్న మానసిక భయాలు తప్ప, మరేమి కారణం కాదు. అందుకే – ఐహేట్ దెమ్!"

నేనిక ఆ విషయం గురించి మరో ముక్క కూడా మాట్లాడలేదు నన్ను చాలాకాలం క్రితం, చాలాకాలంబాటు నన్ను వేధించిన ఆ చిక్కు ప్రశ్న మరోమారు నా జీవితంలోకి ప్రవేశించి, మనసుని దొల్చేస్తుంది మగవాడితో ఆడది సహజంగా ఎందుకు ప్రవర్తించలేదు – ఎందుకు??

ఆ రాత్రి చాలాపేటికివరకూ కిటికి దగ్గర కూర్చొని, ముసురు కొంటున్న చీకటిని సూస్తూ ఆలోచించాను

★ ★ ★

రోజులు గడుస్తున్నాయి

ప్రతి సాయంత్రం నేను, పురుషోత్తమ్ కలుసుకొంటునే వున్నాం. ఒకళ్ళ కథలు ఒకళ్ళకి విన్పిస్తూ, మమ్మల్ని మేం మరింతగా మెరుగు పర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాం

చాలా రోజుల తర్వాత ఓ సాయంత్రం –

ఎంతో హుషారుగా వచ్చాడు పురుషోత్తమ్. ఆనందం అతని ముఖాన్ని వెలిగిస్తోంది చేతిలో మడత పెట్టబడి వున్న నాలుగైదు కాగితాలు-

ఆ కాగితాలని చూడగానే అర్ధమయ్యింది నాకు – పురుషోత్తమ్ కొత్తగా ఏదో వ్రాసాడు!

"ఏమిటి – కొత్త కథ పేరు?' అడిగానతడ్ని ఎంతో ఆసక్తితో.

# "మైడియర్ ఇడియెట్!"

వెంటనే జవాబివ్వలేదు మందు చిన్నగా నవ్వుకున్నాడు ఆ తర్వాత మందహాసంచేసి చెప్పాడు " ఇదేం కథ కాదు!"

'బావుంది పేరు "

'అబ్బే కథ కాదిది' ప్రేమలేఖ – పోస్టు చెయ్యబోతున్న ప్రేమలేఖ!"

'ఎంతో ఆశ్చర్యపోయాను "ప్రేమలో పడ్డానని ఎన్నడూ నాతో అనలేదే' ఏమైతేనేం, అందుకోండి నా అభినందనలు

'చాలా చిత్రంగా జరిగిపోయింది' జస్ట్ కొద్ది రోజుల క్రితం జరిగిందా సంఘటన అర్పిత అనే అమ్మాయికి నేనంటే యిష్టం" ప్రేమపేరు తలవగానే చాలా మంది కుర్రాళ్ళ గొంతులో పలికే మత్తు జీరే పురుషోత్తమ్ కంఠంలోనుండి కూడా తొంగి చూసింది

"సామాన్యంగా మగవాడు వెనకబడి ప్రేమిస్తాడు - కాని స్త్రీ తనంతట తాను ముందుకొచ్చి హృదయాన్ని అర్పించిందంటే, యూ ఆర్ ది లక్కీగై!" చెప్పాను నేను

పురుషోత్తమ్ తన ప్రేమకథ చెప్పటం ప్రారంభించాడు

"అర్పితకి నా కథలంటే చాలా యిష్టం' నా కథలు చదివి, నన్ను కలవాలని ఆమె ఎన్నాళ్లనుంచో కోరుకుంటుంది మొన్న నేను మా బంధువుల పెళ్లికి వెళ్లినపుడు కలిసింది అర్పిత అద్భుతమైన సౌందర్యం ఆమెది!

నన్నెవరో ఆమెకి రచయితగా పరిచయం చేయగానే అర్పిత కళ్లలో ఆనందం తొణికసలాడింది పెదవులపై చిరునవ్వు పుట్టుకొచ్చింది గొంతులో నుంచి ఉత్సాహం తొంగి చూసింది

"పురుషోత్తమ్‌గారూ! మిమ్మల్ని కలవడం నా అదృష్టం' అన్నది నా కథల్లో జీవితాలని బాగా చిత్రీకరిస్తానట. నా కథల కొస మెరుపులు ఆమెని ఆశ్చర్య చకితురాల్ని చేస్తుంటాయట నా కథల కటింగులన్నీ ఆమె భద్రపరిచిందట నా కథ పత్త పుస్తకం చదవటం కోసం ఏమైనా చేస్తుందట

రచనలు చేయడమనేది ఓ అపూర్వ వరం అన్నది రచయితని కలుసుకోవాలన్న చిరకాలపు కోర్కె తీరినందుకు సంతోషించింది నా ఆటోగ్రాఫ్ తీసుకుంది పెళ్లి ఫోటోలు తీసిన కెమేరామాన్‌ని బ్రతిమాలుకొని, నాతో కలిపి. ఫోటో తీయించుకొంది

ఆ పెళ్లి వేడుకల్లో నేనున్న రెండు రోజులు నన్ను అంటిపెట్టుకుని తిరిగింది అర్పిత. మంచినీళ్లు కావాలంటే మెరుపుల్లా పరుగెత్తి పట్టుకొచ్చేది టిఫిన్, భోజనం అన్నీ వేళకు అమరేలా చేసింది

నేను తక్కువ తింటుంటే, రచయితకి కలం బలంతో బాటు కండబలం కూడా కావాలి అని చనువుగా కసిరి, దగ్గరుండి ఎక్కువ వడ్డించింది

నా చిరునామా అడిగింది ఉత్తరాలు వ్రాస్తే జవాబిస్తారా అని ప్రాధేయపడింది

తమ వూరొస్తే తప్పక యింటికి రమ్మని ఆహ్వానించింది


నాలుగు రోజుల క్రితమే అర్పిత దగ్గర్నుండి వుత్తరమొచ్చింది నేనీ మధ్యకొత్తగా వ్రాసిన కథ నాలాంటివాడు వ్రాయాల్సిన కథ కాదని, ఎప్పటిలాగే నవ్యత్వం వున్న ఇతివృత్తాలని మాత్రమే ఎన్నుకోమని వ్రాసింది నేను 'టాప్ వన్' కావాలని అభినందనలు తెల్పింది ఆ వుత్తరంలో ఎంత అభిమానం? ఎంత ఆప్యాయత ?


వయసులో వున్న ఓ ఆడపిల్ల పూర్తిగా అపరిచితమైన మగవాడితో అంత చనువుగా మాట్లాడి, ఆప్యాయతని పంచిపెట్టిందంటే అది ప్రేమకాక మరేమిటి? ఖచ్చితంగా ప్రేమే' అందుకే ఈ ప్రేమలేఖ!" ఉత్సాహంతో చెప్పాడు పురుషోత్తమ్.

నేనూ నవ్వాను - ఆనందంతో కాదు, నా మిత్రుడు ప్రేమించాడని అసలేకాదు

ఇన్నాళ్లకి నా చిక్కు ప్రశ్నకి నేను జవాబు పొందగలిగినందుకు. మనుషుల మనసూ లోతట్టు పొరల్లోని బలహీనతల్ని అర్ధం చేసుకోగలిగినందుకు.

పురుషోత్తమ్' నువ్వు నన్ను చాలా రోజుల క్రితం ఓ ప్రశ్న అడిగావు గుర్తొచ్చిందా? ఆడది ఓ మగవాడితో ఎందుకు మామూలుగా మాట్లాడలేదూ







చదువుకున్న వారందరూ ఒక్క మాదిరిగా ఉండరు. గొప్ప ప్రతిభావంతులు తమ విద్యను వృద్ధి చేసుకుని, పరిశీలించి కొత్త విషయాలు కనిపెట్టి లోకానికి మహోపకారం చేస్తూ కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తారు. కొందరు ఉన్న జ్ఞానంతో తృప్తిపడి సాఫీగా జీవనం గడపడమే ధ్యేయంగా భావిస్తారు. మూర్ఖులైన కొందరు విద్య నేర్చుకున్నా, తాము చదువుకున్న దానిని విపరీతంగా అర్థం చేసుకుని అనర్థాలకూ, చిక్కులకూ గురియై, నలుగురిలో నవ్వుల పాలవుతూ ఉంటారు. చదువుకున్న దానిని బాగా అర్థం చేసుకుంటే– మూర్ఖులని అనిపించుకోరు. చిక్కులూ పడరు.

ఒక ఊరిలోని ఇద్దరు మిత్రులు విద్యకోసం దూరదేశం వెళ్ళి సంస్కృతంలో పాండిత్యం సంపాదించారు. వాళ్ళు మూర్ఖులగుట వల్ల అన్నిటికీ, అసలు అర్థాలు గ్రహించక పెడ అర్థాన్నే తీసుకుని చిక్కులపాలయేవారు.

చదువు ముగించాక వారు స్వగ్రామానికి బయలుదేరారు. కొంత దూరం వెళ్ళాక, వారు వెళ్ళే దారి రెండుగా చీలినది. ఏ దారిన వెళ్ళాలో వారికి తెలియక, కొంచెం సేపటికి "మహాజనో యేన గతః స పంథాః" అనే మాట

# మూర్ఖుల పాండిత్యం




## ధర్మపథం

జ్ఞప్తికి తెచ్చుకొని "పెద్దలు నడుచుకొనే పద్ధతినే నడుచుకోవాలి" అనే సరియైన అర్థాన్ని గ్రహించక "పదిమంది నడిచి వెళ్ళేదే దారి" అని తప్పుగా అర్థం చేసుకొని ఒక శవం వెంట పోతున్న జనం వెంట వెళ్ళారు. శ్మశానంతో ఆ దారి నిలిచిపోయింది. అందువల్ల వీరు వెనక్కి వచ్చి రెండో దారిని కొంతదూరం వెళ్ళగా ఒక నది అడ్డువచ్చింది. దాన్ని సులభంగానే దాటవచ్చును. అయినా, ఒక పెద్ద ఆకు కొట్టుకురావడం చూచి, ఆ ఇద్దరిలో ఒకడు "ఆగమిష్యతియత్ పత్రం తదస్మాంస్తారయిష్యతి" (వచ్చే తెప్ప మనల్ని నదిని దాటిస్తుంది) అనే దానిలో పత్రం అనే దాన్ని "ఆకు" అని తప్పుగా అర్థం చేసుకుని, దానిపై కూర్చుండి, మునిగిపోయాడు. తర్వాత మెల్లగా లేచి, ఎలాగో నదిని దాటి ఒడ్డు చేరుకున్నాడు. రెండోవాడు ముందుగానే ఒడ్డు చేరాడు. తర్వాత రాత్రికి వారు ఒక ఊరు చేరుకున్నారు. పండితులని గౌరవించి ఒక గృహస్థు భోజనం పెట్టాడు. భోజనంలో గారెలు వడ్డించారు. వాటికి నడుమ రంధ్రాలుంటాయిగదా! "ఛిద్రేష్వనర్థాః బహులీ భవంతి" అనే సూక్తినిబట్టి "ఛిద్రాలవల్ల– రంధ్రాలవల్ల అనర్థాలు ఎక్కువ అవుతాయి" అని తలచి ఆ మూర్ఖ విద్వాంసులు కమ్మని గారెలను తినడం మానివేశారు. "తప్పులు సంభవించినప్పుడు, వాటివల్ల అనర్థాలు ఎక్కువ కాగలవు" అని ఆ సంస్కృత సూక్తికి గల అసలు అర్థం.

చదువుకొన్నంత మాత్రాన ప్రయోజనం లేదు. దానిని సరిగా అర్థం చేసుకోవాలి. పదాలకు అనేకమైన అర్థాలుంటాయి. సరియైన అర్థం గ్రహించక పోతే చిక్కులు కలుగుతాయి. అట్టివారు నవ్వులపాలవుతారు.

–బులుసు వేంకట రమణయ్య

అని

ఎందుకో తెలుసా - ఇందుకే!

ఓ అమ్మాయి నీ కథలు చదివి, నీ రచనాశక్తి పట్ల గౌరవంతో నీమీద ఆదరం చూపి, కొద్ది గంటలు నవ్వుతూ మాట్లాడినంత మాత్రాన ఆ ఆరాధనని, అభిమానాన్ని - అదంతా ప్రేమ అనుకొనే స్థాయికి దిగజారిపోయావు నువ్వు - రచయితవి అయివుండి

ఇక మామూలు మగాళ్ళ సంగతి చెప్పాలా?

ఆడపిల్ల ఏదో అవసరమై పల్కరించినా, నువ్వేసిన జోక్కి జోకేసింది తోటి మానవుడేకదాని నవ్వితే, ఆ ఆడదాని మనసులో ఆ బాపతు వుద్దేశముందని, మనల్ని తెగ ప్రేమించేస్తుందని, అందుకే మాట్లాడిందని, నవ్విందని వక్ర భాష్యాలు చెప్పుకుంటాము

మరి ఆడది మామూలుగా ఎలా మాట్లాడుతుంది?

ఒకటి ఆలోచించు నేస్తం - ఆడపిల్ల బయటికి ఎందుకు రాలేకపోతుంది వాళ్ళు మానసిక వికాసం ఎందుకు పొందలేకపోతున్నారు - ఇవన్నీ బహుశా పెద్ద పెద్ద మాటలు, బోరు కలిగించే వాక్యాలు కావచ్చు.

అనుక్షణం మనలో సలసల మరిగే రక్తం అమ్మాయిల్ని చూస్తే మామూలుగా వుండనివ్వదు కాబట్టి -!

మంచితనం ముసుగేసుకొన్నవాడు సిన్మాహాళ్ళల్లో, సిటీ బస్సుల్లో అదే సందని అమ్మాయిల అవయవాల్ని తాకేస్తూ, తడిమేస్తూ సంతృప్తిపడిపోతాడు

నోటి దురద వున్నవాడు 'అ, ఆ' అన్న పెద్ద బోర్డు తగిలించుకొని, కారుకూతలు కూస్తాడు ఇంకొంచెం తెగించినవాడు, మనం పెట్టుకున్న కట్టుబాట్లు లెక్కచెయ్యనివాడు ఆ అమ్మాయి చెయ్యి పట్టుకొంటాడు

ఈ దేశంలో ఆత్మవంచన చేసుకోకుండా నిజాయతీగా నిజం చెప్పగలిగే దమ్ముంటే చాలామంది మగవాళ్ళ దృష్టిలో ఆడదంటే మగవాడి పొందుకోసం సృష్టించబడ్డ ఓ విందు భోజనం!

అందరు మగవాళ్ళు యిలా వుండకపోవచ్చు - కాని ఎక్కువ శాతం మగవాళ్ళు ఆడదాన్ని గురించి ఇలా వూహించుకోవడానికే ఎక్కువగా యిష్టపడ్తారు.

అందుకే ఆడది రిస్క్ తీసుకోవటానికి ఇష్టపడదు. అది పిరికితనంకాదు. ముందు జాగ్రత్త!

ఆడవాళ్ళు నూతిలో కప్పలే - నిజమే! కాని ఆ నూతిలో పడేసింది మనమే" బయటకు రాకుండా అడ్డుపడుతుంది మనమే!!!

వ్యక్తిత్వం వికాసం అని మనం కబుర్లు చెప్పుకుంటే లాభంలేదు బ్రదర్! దానికి వీలైన వాతావరణం సృష్టించాలి.

అప్పుడు ఆడవాళ్ళకి వ్యక్తిత్వాలుంటాయి.

ఈ దేశంలో ఆడపిల్లలు - ఆడపిల్లలే! మగవాడు ఆమె పట్ల తోటి మనిషిగా కాకుండా 'మగవాడి'గానే ప్రవర్తించినంత కాలం ." నేను చెబుతూనే వున్నాను

హఠాత్తుగా పాలిపోయినట్లు పురుషోత్తమ్ ముఖంలో ఏదో మార్పు -

అతని కళ్ళకి హుషారు వీడ్కోలు చెప్పేసింది.

అతని చేతుల్లోని ప్రేమలేఖ నాలుగు కాగితాలయ్యి, ఎనిమిది ముక్కలయ్యి, మరిన్ని చిన్న చిన్న ముక్కలుగా మారిపోయాయి. □